रजिस्ट्री सं. डि. २२१
Registered No. D. 221
రిజిస్ట్రీ సంఖ్య. డి. 221

Price : Rs. 5-00
మూల్యము : రూ. 5-00

# भारत का राजपत्र
# The Gazette of India
# భారత రాజపత్రము

असाधारण

**EXTRAORDINARY**

అసాధారణ

भाग XVI अनुभाग 1

Part XVI Section 1

భాగము XVI అనుభాగము 1

प्राधिकार से प्रकाशित

**PUBLISHED BY AUTHORITY**

ప్రాధికారము ద్వారా ప్రచురింపబడినది

सं/–१ नई दिल्ली सोमवार २ जूलै १९९० ११ आषाढ १९१२ शक खंड ५
No. 1 New Delhi Monday 2nd, July 1990 11th Ashad 1912 Saka Vol. 5
సంఖ్య. 1 న్యూఢిల్లీ సోమవారము 2వ జూలై 1990 11వ ఆషాఢ 1912 శక సంపుటము 5

## MINISTRY OF LAW AND JUSTICE
## (LEGISLATIVE DEPARTMENT)

New Delhi, 25th October, 1989/3rd Kartik 1911 Saka

The Translations in Telugu of the following, namely :—

(1) The Protection of Civil Rights Act, 1955 (Act 22 of 1955), (2) The Cattle Trespass Act, 1871 (Act 1 of 1871) and (3) The Specific Relief Act, 1963 (Act 47 of 1963), are hereby published under the authority of the President and shall be deemed to be the authoritative texts thereof in Telugu under clause (a) of Section 2 of the Authoritative Texts (Central Laws) Act, 1973 (Act 50 of 1973).

## శాసన మరియు న్యాయపాలన మంత్రిత్వ శాఖ.
## (శాసన నిర్మాణ విభాగము)

న్యూఢిల్లీ 25 అక్టోబరు, 1989/3వ కార్తీక 1911 శక

ఈ క్రింది చట్టములు, అనగా :—

(1) ది ప్రొటెక్షన్ ఆఫ్ సివిల్ రైట్స్ యాక్టు, 1955 (1955లోని 22వ చట్టము) (2) ది కేటల్ ట్రెస్‌పాస్ యాక్టు, 1871 (1871లోని 1వ చట్టము) మరియు (3) ది స్పెసిఫిక్ రిలీఫ్ యాక్టు, 1963 (1963లోని 47వ చట్టము) ల యొక్క తెలుగు అనువాదములు రాష్ట్రపతి ప్రాధికారముక్రింద ఇందుమూలముగా ప్రచురించడమైనది. ఈ అనువాదములు ఆ చట్టములకు, ప్రాధికృత పాఠముల (కేంద్ర శాసనముల) చట్టము, 1973 (1973లోని 50వ చట్టము) యొక్క 2వ పరిచ్ఛేదములోని ఖండము (ఏ) క్రింద ప్రాధికృత తెలుగు పాఠము లైనట్లు భావించవలెను.

# నిర్దిష్ట పరిహార చట్టము, 1963
# (1963 లోని 47 వ చట్టము)

( 13 డిసెంబరు, 1963. )

కొన్ని రకముల నిర్దిష్ట పరిహారములకు సంబంధించిన శాసనమును వివరించి సవరించుటకైన చట్టము.

భారత గణరాజ్యము యొక్క పదునాల్గవ సంవత్సరములో పార్లమెంటుచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది :

## భాగము–1

## ప్రారంభిక

సంగ్రహనామము, విస్తరణ మరియు ప్రారంభము.

1. (1) ఈ చట్టమును నిర్దిష్ట పరిహార చట్టము, 1963 అని పేర్కొననగును.

(2) ఇది జమ్మూ, కాశ్మీరు రాజ్యము మినహా యావద్భారత దేశమునకు విస్తరించును.

(3) ఇది కేంద్ర ప్రభుత్వము అధికారిక రాజపత్రములో అధిసూచన ద్వారా నియతము చేయు తేదీన [1] అమలులోనికి వచ్చును.

నిర్వచనములు.

2. ఈ చట్టములో, సందర్భగీత్యా అర్థము మారిననే తప్ప—

(ఎ) "బాధ్యత" లో శాసనము ద్వారా అమలుపరచదగు ప్రతి కర్తవ్యము చేరియుండును ;

(బి) "సెటిల్ మెంటు" అనగా, [ భారత ఉత్తరాధికార చట్టము, 1925 (1925 లోని 39 వ చట్టము) లో నిర్వచింపబడినట్లు, వీలునామా లేక అనుబంధ వీలునామా మినహా ] స్థిర, చరాస్తులయందలి ఉత్తరోత్తర హితముల యొక్క గమ్యమును, లేక సంక్రమణమును పరిష్కారము చేయు లేక పరిష్కారము చేయుటకు కరారుచేసికొనిన లిఖితపత్రము అని అర్థము ;

(సి) "ట్రస్టు" నకు భారత ట్రస్టుల చట్టము, 1882 (1882 లోని 2 వ చట్టము) యొక్క 3 వ పరిచ్ఛేదములో ఏ అర్థము కలదో ఆ అర్థమే ఉండును; మరియు అందు ఆ చట్టమునందలి 9 వ అధ్యాయము యొక్క భావములో ట్రస్టు స్వభావముగల బాధ్యత చేరియుండును ;

(డి) "ట్రస్టీ" లో ఆస్తిని ట్రస్టుగ కలిగియుండు ప్రతి వ్యక్తియు చేరియుండును ;

(ఇ) ఇందు ఉపయోగింపబడి నిర్వచింపబడనట్టివై భారత కాంట్రాక్టు చట్టము, 1872, (1872 లోని 9 వ చట్టము) లో నిర్వచింపబడిన ఇతర పదములు, పద బంధములన్నియు ఆ చట్టములో వాటికి ఈయబడిన అర్థములనే క్రమముగా కలిగియుండును.

---

[1] 1వ మార్చి 1964, అధిసూచన సంఖ్య యస్.ఒ.189, తేదీ 13-1-1964 భారత రాజపత్రము, భాగము–II , పరిచ్ఛేదము 3(ii), 214 పుట చూడుము.